కొత్త ఉత్సాహంతో ప్రగతికి తోడ్పడాలి

- మందమర్రి జీఎం మనోహర్

వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

మందమర్రి, జనవరి 1 : నూతన సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో మరింత కృషి చేసి, సింగరేణి సంస్థ ప్రగతికి తోడ్పడాలని మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ అధికారులు, కార్మికులకు సూచించారు. ఏరియా జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులందరికీ తల్లిలాంటిదన్నారు. కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదని పేర్కొన్నారు. సింగరేణి కేవలం ఉద్యోగుల సంక్షేమానికే కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధికీ దోహదపడుతుందన్నారు. అలాగే వివిధ విభాగాలోల ఉచిత శిక్షణ ఇస్తూ నిరుద్యోగులు, వృత్తి శిక్షణ కోర్సులతో మహిళలకు అండగా ఉంటున్నదని తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంస్థ ప్రగతికి పాటుపడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, ఫారెస్ట్ మేనేజర్ రమణారెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ బందోపాధ్యాయ, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

గెలుపొందిన వాలీబాల్ జట్లతో సర్పంచ్ ఆడె సౌందర్య శంకర్, నాయకులు

కాసిపేట, జనవరి 1 : కాసిపేట మండలం వెంకటాపూర్‌లో సోమవారం సర్పంచ్ ఆడె సౌందర్య శంకర్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొత్తం ఏడు జట్లు పాల్గొనగా, వెంకటాపూర్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది. లక్ష్మీపూర్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ జట్లకు సర్పంచ్ బహుమతులు అందించారు. యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం రావ్, మెస్రం శ్రీనివాస్, ఆడె కృష్ణ, సోయం మెగారావ్ జంగు తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ : కలెక్టర్ బదావత్ సంతోష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీవోలు

మంచిర్యాల ఏసీసీ : మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

దండేపల్లిలో నృత్యం చేస్తున్న యువకులు

'నూతన' వేడుకలు

- కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
- విందులు, వినోదాలతో సంబురాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఇండ్లలో రంగవల్లులు..

హాజీపూర్/మంచిర్యాల ఏసీసీ/దండేపల్లి/బెల్లంపల్లి/తాండూర్/కోటపల్లి/చెన్నూర్ టౌన్/చెన్నూర్ రూరల్/శ్రీరాంపూర్/సీసీసీ నస్పూర్, జనవరి 1 : మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి, సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. విందులు, వినోదాలతో ఆనందంగా గడిపారు. కేక్‌లు కట్ చేశారు. యువకులు నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. మహిళలు, చిన్నారులు ఉదయం ఇండ్ల ముందు వాకిళ్లలో ముగ్గులు వేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మండల పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అసోషియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జడ్పీ డిప్యూటీ సీఈవో, హాజీపూర్ ఎంపీడీవో అబ్దుల్ హై, దండేపల్లి ఎంపీడీవో మల్లేశ్, మండల పంచాయతీ అధికారులు సప్దర్ అలీ తదితరులున్నారు. అలాగే టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఇక్కడ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, సంయుక్త కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షులు కెజియా రాణి, సతీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, ప్రభు తదితరులున్నారు. గుడిపేటలోని ప్రత్యేక 13వ తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్ బాషా, అడిషనల్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, శరత్ కుమార్, యూనిట్ డాక్టర్ శ్రీధర్ కేక్ కట్ చేశారు. ఎస్ఐలు, ఏఆర్ ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు పలువురు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దండేపల్లి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివా స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి దాసరి తిరుపతిగౌడ్, నాయకులు రాజనాల రమేశ్, కొట్టే రమేశ్, గని అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. తాండూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడనా సంబురాలు జరిగాయి. బెల్లంపల్లి ఏరియా గనులతో పాటు అబ్బాపూర్ ఓసీపీ-2 పరిధిలో, ఏరియా స్టోర్స్, వర్క్‌షాప్‌లో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికుల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేశారు. సీఐ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాండూర్, మాదారం ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నూర్ మండలంలోని కిష్టంపేట, ఆస్నాద్, నాగాపూర్, సోమన్‌పల్లి, కొమ్మెర, పొక్కూర్, బీరెల్లి, అక్కెపల్లి, ఓత్కులపల్లి, గంగారం, ముత్తరావుపల్లి గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సీఐ వాసుదేవరావు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని జీఎం కార్యాలయంతోపాటు శ్రీరాంపూర్ ఓసీపీ, ఆర్కే-8 డిస్పెన్సరీల్లో జీఎం సంజీవరెడ్డి కేక్‌లు కట్ చేశారు. జీఎం కార్యాలయంలో లక్కీడ్రాలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, ఫైనాన్స్ ఏజీఎం మురళీధర్, ఓసీపీ పీవో పురుషోత్తంరెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, సివిల్ డీజీఎం ఆనంద్ కుమార్, ఐఈడీ డీజీఎం చిరంజీవులు, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్‌రావు, డీఎస్‌ఎంవో రమేశ్ బాబు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డిని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామ య్య, నాయకులు వీరభద్రయ్య, ముస్కె సమ్మ య్య, షేక్ బాజీసైదా, కొట్టె కిషన్‌రావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. లైజన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఐఈడీ డీజీఎం చిరంజీవులు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నీలబోయిన కుమార్, సదిరం రా జేంద్రప్రసాద్, బాపయ్య, నవీన్, మల్లేశ్, ఐఎన్టీయూసీ నాయకులు నీలం సదయ్య, వెంగల కుమారస్వామి, లిల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చెన్నూర్ టౌన్ : శివాలయంలో భక్తులు

శ్రీరాంపూర్ : జీఎం సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

చెన్నూర్ రూరల్ : కేక్ కట్ చేస్తున్న మహిళలు

కోటపల్లి : ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

డీఏ వెంటనే విడుదల చేయాలి

దండేపల్లి, జనవరి 1 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల కరువు భత్యం(డీఏ)ను సర్కారు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రూప్లానాయక్, ప్రధాన కార్యదర్శి బనావత్ ప్రకాశ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన 3 విడుతల కరువు భత్యం (డీఏ) విడుదల చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

మందమర్రి, జనవరి 1 : మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక యాపల్ ఏరియాలో జాతీయ రహదారిపై ఎదురెదుగా రెండు బైక్‌లు ఢీ కొట్టుకున్నాయి. దీంతో బెల్లంపల్లి పట్టణానికి చెందిన, కేకే ఓసీ క్లర్క్ కోటేశ్, స్థానిక ఇందిరానగర్‌కు చెందిన మహేశ్‌కు గాయాలయ్యాయి. మంచిర్యాల దవాఖానకు తరలించారు. కోటేశ్‌కు తీవ్రగాయాలవడంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరుగురిపై కేసు

జన్నారం, జనవరి 1 : మండలంలోని తపాలాపూర్ గ్రామానికి చెందిన జెల్ల భీమయ్య ఇంటిపై దాడి చేసిన నల్ల విజయ్‌కుమార్, నల్ల వినయ్‌కుమార్, నల్ల కవిత, సింగిడి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సరళ, సురేఖపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బిక్కులాల్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. సోమవారం ఈ ఆరుగురు భీమయ్య ఇంటి గేటు పగులగొట్టి, ఇంట్లోకి చొరబడ్డారు. అతని భార్యపై దాడి చేసి, కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్లు దూషించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

నెన్నెల, జనవరి 1 : మండలంలోని కొత్తూరులో సోమవారం తలండి దుర్గమ్మ-రాములు జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నీ నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మహ్మద్ జలీల్ ఆధ్వర్యంలో ఆవడం యువ నాయకులు కిషన్‌రెడ్డి, ఎంపీటీసీ దాగం రమేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ నెన్నెల మండల యూత్ అధ్యక్షుడు రమేశ్, నాయకులు తలండి పోషమల్లు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు కొర్తే రవికుమార్, జనార్దన్, బోయిని పోశం, శ్రీనివాస్, జనార్దన్, అశోక్, భీస్మయ్య, మధూకర్, మహేశ్, నరేశ్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

బెల్లంపల్లి, జనవరి 1 : బెల్లంపల్లి తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో మందమర్రి మదర్సా పిల్లలకు సోమవాం నిత్యావసరాలు అందజేశారు. అంతకుముందు వారికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు ఉస్మాన్, సభ్యులు మహేశ్, సద్దాం, చంద్రయ్య, విహాన్, వేదాంత్, మదర్సా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో గణనీయమైన ఉత్పత్తి

- శ్రీరాంపూర్ ఏరియాలో 91, మందమర్రి ఏరియాలో 89 శాతం ప్రొడక్షన్
- వెల్లడించిన ఆయా ఏరియాల జీఎంలు సంజీవరెడ్డి, మనోహర్
- ఉద్యోగులకు అభినందనలు



మందమర్రి : మాట్లాడుతున్న మందమర్రి జీఎం మనోహర్

సీసీసీ నస్పూర్, జనవరి 1 : శ్రీరాంపూర్ ఏరియాలో డిసెంబర్ నెలకు సంబంధించి 91 శాతం ఉత్పత్తి సాధించినట్లు జీఎం సంజీవరెడ్డి తెలిపారు. జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 49,30,500 టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 40,09,458 టన్నుల ఉత్పత్తి (81 శాతం) నమోదు చేసుకున్నదని తెలిపారు. డిసెంబర్‌లో ఆర్కే-6, శ్రీరాంపూర్ ఓసీపీ వందశాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న మూడు నెలలు సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సమష్టి కృషితో సాధించాలని ఉద్యోగులు, అధికారులకు పిలుపునిచ్చారు. వచ్చే మార్చి నుంచి నైనీ బ్లాక్‌లో ఉత్పతిత ప్రారంభం కానున్నదని తెలిపారు. 2023లో స్వచ్ఛతా పక్వాడా, ఎస్‌డీఎల్, సేఫ్టీలో శ్రీరాంపూర్‌కు అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు. 384 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. సేవా సమితి ద్వారా ఇచ్చే వృత్తిశిక్షణ కోర్సుల్లో 473 మంది శిక్షణ తీసుకుంటున్నారని, ఇది సింగరేణిలోనే ప్రప్రథమమని పేర్కొన్నారు. చెన్నూర్‌లో మూతపడ్డ గనుల స్థలాల్లో సోలార్ పవర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ముగిసేలోగా ఇక్కడ 540 మెగావాట్ల పవర్ ఉత్పత్తి చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, ఏజెంట్లు ఏవీ రెడ్డి, రాముడు, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మందమర్రిలో 89 శాతం..

మందమర్రి, జనవరి 1 : మందమర్రి ఏరియాలోని బొగ్గు గనుల్లో గడచిన డిసెంబర్‌లో 89 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం ఏ మనోహర్ తెలిపారు. నిర్దేశిత లక్ష్యం 4.33లక్షల టన్నులకు గాను 3,87,202 టన్నులతో 89 శాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గని 118 శాతం.., కేకే-5 భూగర్భ గని 111 శాతం ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. అందుకు ఆయా గనుల అధికారులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు ఎంతో కృషి చేశారని ఆయన వారిని అభినందించారు. అలాగే కేకే-1, ఆర్కే-1ఏ గనులు మూతపడడం వల్ల కొంత లక్ష్యాల సాధనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మూతపడిన గనుల స్థానంలో ప్రస్తుతం కొనసాగుతున్న కాసిపేట, కాసిపేట-2, శాంతిఖని, కేకే-5 గనుల నిర్దేశిత లక్ష్యాలను పెంచనున్నట్లు చెప్పారు. కేకే ఓసీ నిర్దేశిత లక్ష్యం 1.75 లక్షల టన్నులకు గాను 1,62,751 టన్నులతో 93 శాతం ఉత్పత్తి సాధించిందని వెల్లడించారు. గతేడారి డిసెంబర్ నాటికి 87 శాతం ఉత్తత్తి సాధించగా, ఈ ఏడాది 89 శాతం సాధించినట్లు వెల్లడించారు. ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, కార్మికుల సమష్టి కృషితోనే సాధ్యమైందని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేశ్, డీవైపీఎం ఎండీ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్ : మాట్లాడుతున్న ఏరియా జీఎం సంజీవరెడ్డి

వైభవంగా అక్షింతల శోభాయాత్ర

దండేపల్లి : తాళ్లపేటలో శ్రీరామ మందిర అక్షింతలతో భక్తులు

దండేపల్లి, జనవరి 1 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరామ మందిర అక్షింతలు సోమవారం మండలంలోని తాళ్లపేట ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు ఇంటింటికీ శ్రీరామ మందిర అక్షింతలతో పాటు రామమందిర చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 1 : కోటపల్లి మండల కేంద్రంలో అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, కొండపాక చారి, రాగం స్వామి, రాళ్లబండి శ్యాంసుందర్, వారణాసి సురేందర్, వంగల రామకృష్ణ, కాగితపు సుభాష్, కొత్తవడ్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల ఏసీసీ, జనవరి 1 : మంచిర్యాలలో నేడు అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల అయోధ్య శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ధార్మిక, ఆధ్యాత్మిక, మహిళల కోలాట బృందాలు, పట్టణ వాసులు కుటుంబ సమేతంగా తరలి రావాలని కోరారు. సాయంత్రం 5 గంటలకు మంచిర్యాల విశ్వనాథ స్వామి దేవాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అలాగే చున్నంబట్టి వాడ సీతారామ కాలనీ శ్రీ భక్తాంజనేయ శివ పంచాయతీ నవగ్రహ దేవాలయం నుంచి అక్షింతలను ఇంటింటికీ ఇస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వాహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి, జిల్లా సంయోజక్ విశ్వేశ్వర శర్మ, విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేశ్, మంచిర్యాల ఆర్ఎస్ఎస్ కార్యదర్శి పర్వతాలు నరసయ్య, జిల్లా సహకార మహాబాపు, శ్రీ సీతారామ కాలనీ సున్నంబట్టివాడ సంయోజక్ తోట సదానందం, సీతారామ కాలనీ సహా సంయోజక్ కుంచాల శంకరయ్య, జిల్లా అయోధ్య శ్రీరామ చైత్ర ట్రస్ట్ సభ్యులు మద్దూరి రాజు యాదవ్, జిల్లా ప్రముఖులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, సీతారామ కాలనీవాసులు పాల్గొన్నారు.

కోటపల్లిలో రాములవారి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

బీమా కోరేగావ్ అమరులకు నివాళి

లక్షెట్టిపేట : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సభ్యులు

మంచిర్యాలటౌన్, జనవరి 1 : మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం బీమా కోరేగావ్ అమరులకు బహుజన సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అసైఖ్యతలను సృష్టిస్తున్న మనువాద వ్యవస్థను నిర్మూలించేందుకు 206 ఏండ్ల క్రితమే పోరాటం సల్పిన గొప్పవ్యక్తులు భీమాకోరేగావ్ వాసులని పేర్కొన్నారు. వారు అందించిన చైతన్యంతోనే కుల వ్యవస్థ నిర్మూలనకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. జనవరి 1న భీమాకోరేగావ్ అమరుల శౌర్య దివస్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాడు మహారాష్ట్రను ఏలుతున్న పీష్వా రాజుల కుల దురహంకారాన్ని ఎదుర్కోవడానికి బహుజన వీరులు చేసిన వీరోచిత పోరాటమే కోరేగావ్ యుద్ధంగా చరిత్రలో నిలిచిపోయిందని, నాటి బహుజనుల పోరాటం ఆంగ్లేయుల కోసం కాదని, ఆత్మాభిమానం కోసమని, కులవ్యవస్థ నిర్మూలన కోసమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం రామ్మూర్తి, బీసీ ఐక్యవేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు దేవి సత్యం, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు గొడిసెల రాజారాం, దేవి పోచయ్య, కామిల్ల జయరావు, తుకారాం, తోటపల్లి భూమన్న, ఎడ్ల కిష్టయ్య, శ్రీమన్నారాయణ, ఎల్లయ్య, యుగంధర్, దశరథం పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, జనవరి 1: బీమానది ఒడ్డున ఉన్న కోరేగావ్ గ్రామంలో దళితుల ఆత్మగౌరవ పోరాటం ద్వారా నూతన సమాజ ఆవిర్భావానికి పునాది పడిందని అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు ముల్కల్ల రాందాస్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సోమవారం బీమా కోరేగావ్ అమర వీరుల స్తూపం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శనిగారపు లింగన్న, బిరుదుల ధర్మయ్య, బైరం రవి, తొగరు రాజు, అల్లంపల్లి రమేశ్, విక్రమ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

కాసిపేటలో..

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 1 : కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బీమా కోరేగావ్ విజయ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ జాడి పోశం, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట సత్యం, సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, నాయకులు దాసరి రాజన్న, టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, పులి శంకర్, లంక లక్ష్మణ్, దాసరి రాంచందర్, ఉప్పులేటి మధు నయ్య, కురుమ నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సీసీసీ నస్పూర్, జనవరి 1 : శ్రీరాంపూర్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి అశోక్ భార్య శారదకు క్యాన్సర్ వచ్చింది. కాగా, తోటి ఉద్యోగులు రూ.21వేలు విరాళాలు సేకరించారు. ఈ నగదును బాధిత కుటుంబానికి జీఎం సంజీవరెడ్డి అందజేశారు. తమ తోటి ఉద్యోగులు ఆపదలో ఉన్న ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి సహాయ, సహకారాలు నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, ఫైనాన్స్ ఏజీఎం మురళీధర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, సివిల్ డీజీఎం ఆనంద్‌కుమార్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్లు వేదవ్యాస్, లోకనాథ్‌రెడ్డి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న జీఎం సంజీవరెడ్డి

దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మిత్రులు

దండేపల్లి, జనవరి1: దండేపల్లి మండలం మాకులపేట జీపీ పరిధిలోని కోయపోచగూడెం గిరిజనులకు సోమవారం ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మిత్ర బృందం ఆకుల రాజేందర్, గడ్డం రాంచందర్, కల్లెం రాజన్న, వెంకటేశ్, సునీల్, స్వామి, లచ్చుపటేల్, పుట్టపాక తిరుపతి, మాడ దయాకర్, బాపు, నవీన్, తిరుపతి, శంకరయ్య, శ్రీను, రామయ్య తదితరులున్నారు.

వాహనం ఢీకొని బర్రె మృతి

భీమారం, జనవరి 1 : మంచిర్యాల-చెన్నూర్ జాతీయ రహదారిపై స్థానిక బీసీ హాస్టల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని బర్రె మృతి చెందిందని బాధితుడు బండి మల్లేశ్ తెలిపాడు. మేతకు వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. పరిహారం అందించాలని వేడుకున్నాడు.